ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


ప్రొద్దుటూరు : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అయిన తనతోపాటు కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె గ్రామ పంచాయతీ కొత్తపేట గ్రామంలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, బోడెల మల్లికార్జునరెడ్డి, రామిరెడ్డి రాజారెడ్డి, రామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, గుద్దేటి జయరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, మండెద్దుల శ్రీనివాసులరెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌడూరులో..

ప్రొద్దుటూరు : మండల పరిధిలోని చౌడూరు గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రచారంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పార్వతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్న బోరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లా లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ నేటపల్లి చంద్రుడు, మాజీ జెడ్పీటీసీ పల్లా భాస్కర్‌రెడ్డి, పల్లా మహేశ్వరరెడ్డి, చిలంకూరు వెంకటసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, ఎంపీటీసీ భరత్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రాచమల్లు కుమార్తె ప్రచారం

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కుమార్తె పల్లవి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మెహనూర్, వార్డు ఇన్‌చార్జి షేక్ నూరి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, గుమ్మళ్ల పద్మావతి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, సుభాన్ బాషా పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రాచమల్లు కుమార్తె పల్లవి


రాజుపాళెం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాచమల్లు రాఘవేంద్రారెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

రాజుపాళెం : వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్న కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి కోరారు. రాజుపాళెంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు లాయర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, జగదీశ్వరరెడ్డి, వాసుదేవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటసుబ్బమ్మ, మాజీ ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య, వార్డు మెంబర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు గోనా సుబ్బారెడ్డితోపాటు 20 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. జగనన్న సుపరిపాలనను చూసి పార్టీలోకి నాయకులు వలసలుగా వస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి, వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నాగదాసరి చెంద్రాయుడు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు స్నూకర్ భాస్కర్‌తోపాటు స్థానికులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు


చెంద్రాయుడును వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కౌన్సిలర్ మునివంశీధర్‌రెడ్డి

FORMAT C-1
(For Candidate to publish in news papers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No : 536/2011 (public interest foundation and Ors Vs Union of India & Anr.)

Name and Address of the candidate : **RACHAMALLU SIVA PRASAD REDDY,** Door No.28/391, RAMESWARAM, PRODDATUR, YSR KADAPA DISTRICT, Pin code- 516 360 Andhra Pradesh

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of the Election : **GENERAL ELECTION -2024.**

Name of the Constituency : **132 - PRODDATUR**

SL. No	Pending Criminal Cases			Details about the cases of conviction for criminal offences	
	Name of the Court	Case No. and Status of the cases	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of the court & Date (s) of order (s)	Description of offences and punishment imposed
1	Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P.,	CC No. 17/2020 for Trial	U/S 341, 188 of I.P.C., On 25-05-2018 the contesting candidate along with 27 of his followers held dharna by sitting on Korrapadu Road, near Old Bus-stand, Proddatur got demolishing old; bus-stand building and two municipal shops and construction of new buildings in the same place to start Anna Canteen thereby caused obstruction for the free flow of vehicular traffic and movement general public and thereby violated the prohibitory orders under Section 30 of A.P. Police Act.	Not Applicable	Not Applicable
2	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	FIR.No. 12/2024 Under Investigation	U/S 188 r/w 34 of I.P.C., On 05-04-2024 the contesting candidate with other persons conducted election campaign with sticker (bottu), Woman voters without prior permission from the Returning Officer, the Proddatur Assembly Constituency, violating model code of conduct of the General Election-2024.	Not Applicable	Not Applicable
3	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No. 15/2024 Under Investigation	u/s 353, 506 of I.P.C., On 11-01-2024 the contesting candidate went to S.E.B. Police Station raised hue and cries stating that wherein the C.I., and how dare he is to file a case against his person Pullaiah, who seized liquor bottles and obstructed legitimate duties of the complainant who as discharged his duties the accused abused in filthy language.	Not Applicable	Not Applicable
4	Crime No.84/2024 of 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No.84/2024, Under Investigation.	u/s 448, 506 r/w 34 of I.P.C., On 19-02-2024 the contesting candidate along with his followers went to the house of the complainant as the part of campaign the coming elections and entered into her house, though the complainant reply her husband was not present in their house requested him to come later. But he trespass into the house and bolted the gate, the candidate warned her and her husband in the event of joining another party they may resign to YSRCP with high tone and returned with dire consequences.	Not Applicable	Not Applicable
5	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No. 109/2024. Under Investigation	U/S 188 of I.P.C., On 19.03.2024 at 38th election ward proddatur town in which the accused A1 Palla Suresh, A2 Palla Rama Devi, 38th ward Counsilor taken election camping with out obtaining prayer permission for the authorities and there by violated the model code conduct. On that Smt.K.Hymavathi, CDPO and Flying Team-1 proddatur urban larged return compliant on 20.03.2024. A1 and A2 were served notice U/s. 41A CRPC and on 28.03.2024. A3 Sri.Rachamallu Siva Prasad Reddy is the contesting MLA candidate also served U/s.41A CRPC.	Not Applicable	Not Applicable

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం


జమ్మలమడుగు: ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేవగుడి గ్రామాల ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

కొండాపురం : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ పేర్కొన్నారు. కొండాపురంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, కొండాపురం సింగిల్ విండో అధ్యక్షుడు కొండు వాసుదేవారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌భాషా, కిట్టయ్య యాదవ్, ప్రవీణ్‌యాదవ్, రామంజులరెడ్డి, చోటు, సాయి, కొండు వినోద్‌కుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని 7వ వార్డులో జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యర్రంరెడ్డి లావణ్య, కో ఆప్షన్ సభ్యుడు డి. సూర్యనారాయణరెడ్డి, ఆ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు వై.విశ్వభార్గవరెడ్డి, జెక్కు చెన్నక్రిష్టారెడ్డి, గంగాక్రిష్టారెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, మల్లు కేశవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి. వై.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమకూరులో..

ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరు గ్రామంలో ఎర్రగుంట్ల పట్టణ ముస్లిం మైనార్టీలు, మత గురువులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా, యాసోబ్, గౌస్ మొహిద్దీన్, మగ్బుల్‌బాషా, ఇస్మాయిల్, సాధికజిలాన్, అస్తుబాయ్ మస్తాన్, హుస్సేన్‌వలీ, ఫక్రుద్దీన్, ఖాదర్‌వలి, అమీర్ బాషా, అన్వర్‌బాషా, మాబు, ఖాసీం, రహంతుల్లా, బహాదుర్ పాల్గొన్నారు.

చంద్రబాబువి మోసపూరిత వాగ్దానాలు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారం దక్కించుకోవడం కోసం మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నాడని, ప్రజలు నమ్మవద్దని మైలవరం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. మైలవరం మండలంలోని నవాబుపేట, దుగ్గనపల్లె గ్రామాల్లో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ మహాలక్ష్మి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యర్రబోలు భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గుర్విరెడ్డి, సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, మండల కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.


కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్


మైలవరం మండలం నవాబుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఊపందుకున్న ప్రచారం

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ సాధారణ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బుధవారం మండలంలోని చింతకుంట, చెన్నారెడ్డిపల్లె గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు వరదారెడ్డి, గుర్రప్ప, డాక్టర్ నవజ్యోత్ రెడ్డి, సుమంత్, మునయ్య, చెంచన్న, రాజగోపాల్ రెడ్డి, కోటిరెడ్డి, అమర్, వీరమ్మ, వాసు, విజయానంద్, రాజశేఖర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.


ఎర్రగుంట్ల : 7వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి


ముద్దనూరు : కరప్రతాలు పంపిణీ చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి


రాజుపాళెం : మాట్లాడుతున్న డీఎస్పీ మురళీధర్

రాజుపాళెం : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ప్రొద్దుటూరు డీఎస్పీ డి.మురళీధర్ కోరారు. రాజుపాళెం పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ కె.రమణారెడ్డి, ఎస్ఐ పి.తులసీ నాగప్రసాద్, ఏఎస్ఐలు సుబ్బారెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రొద్దుటూరు క్రైం : మే 13న జరగబోయే ఎన్నికల్లో ఓటర్లందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని టూటౌన్ సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. నడింపల్లె, కోటవీధి, దస్తగిరిపేట, జిన్నా రోడ్డు, అలీబేగ్ వీధి తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

ప్రొద్దుటూరు : పట్టణంలో మే డే సందర్భంగా బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెన్నానగర్‌లో ఉన్న ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి బి.రామయ్య, పౌరసరఫరాల సంస్థ హమాలీ గోడౌన్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ అనుబంధ రంగాల నాయకులు వై.హరి, శ్రీను, శివారెడ్డి, మాబు, మధు, సుధాకర్, గురవయ్య, శ్రీరాములు, దౌలా, అల్లాబకాష్, నిర్మల, ప్రమీల, రాణి పాల్గొన్నారు.


సీఐటీయూ ఆధ్వర్యంలో...

స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి విజయకుమార్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, సునీత, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు సాల్మన్, రాఘవ, భవన నిర్మాణ, ఆటో యూనియన్ల నాయకులు పక్కీరయ్య, రమేష్, శేఖర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, సర్వేశ్వరి, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి, ఐఎంఎల్ నాయకుడు రాముడు, కృష్ణయ్య, మెడికల్ యూనియన్ నాయకులు రామలింగారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల, ఆర్టీపీపీలోని పలు కార్మిక సంఘాలు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఎర్రగుంట్లలోని ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో వారి కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జెండాను ఎగుర వేశారు.







క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామ పత్రాన్ని అందజేస్తున్న వలంటీర్లు

అట్లూరు: అట్లూరు సచివాలయం పరిధిలోని ఎనిమిది మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వలంటీర్లు హరికృష్ణ, ఈశ్వరయ్య, రమణ, రామకృష్ణ, లక్ష్మిదేవి, ప్రవల్లిక, పద్మప్రియ, శశికుమార్ ఎంపీడీఓ హయానుల్లాకు రాజీనామ పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగాలు ముఖ్యం కాదని, జగనన్న గెలుపు కోసం పనిచేస్తామని ప్రకటించారు.

పోరాట స్ఫూర్తినిచ్చే మేడే



జండా ఎగురవేసిన నాయకులు

పోరుమామిళ్ల: మేడే పోరాట స్ఫూర్తినిచ్చిందని ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ అన్నారు. మే డేను పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో బుధవారం ఎర్రజండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పిడుగు మస్తాన్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికులు హక్కుల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు చేశారన్నారు. ప్రాణాలు అర్పించారని, జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. ప్రభుత్వాల్లో మార్పు వచ్చినపుడే కార్మికుల జీవితాలు బాగుపడతాయన్నారు. సీపీఐ, ఏఐటీయుసీ నాయకులు రవి, కేశవ, సఫా, పీరయ్య, మహమ్మద్ రఫీ, చెన్నయ్య, రేణుకమ్మ, నరసింహులు, అబ్దుల్ ఖాదర్, నారాయణ పాల్గొన్నారు.

కార్మికులను సన్మానించిన సర్పంచ్


ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా బుధవారం పోరుమామిళ్ల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ సుధాకర్ సన్మానించారు. మేస్త్రీ నాగయ్య, ఫాతిమ, శారద, ఖాశింపీరా, రామయ్యలతో పాటు డ్రైవర్ నగేష్, రమణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి మస్తాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ పరేషాన్



కప్పల నరసింహులు

బ్రహ్మంగారిమఠం: దివ్యాంగులు, అవ్వాతాతలకు పెన్షన్ అవస్థలు తప్పడం లేదు. ప్రతి నెల 1వ తేదీన ఇంటి దగ్గరకే వాలంటీర్లు పెన్షన్ సొమ్మును అందజేసేవారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వీరు విధులకు దూరంగా ఉంటున్నారు. బుధవారం బి.మఠం మండలంలోని మల్లేపల్లె గ్రామ సచివాలయం సిబ్బంది లింగాలదిన్నెపల్లె, ఎస్టీ కాలనీకి వచ్చారు. గ్రామంలోని వృద్ధులను ఒక దగ్గరకు రమ్మన్నారు. అక్కడికి వెళ్లగా ఆధార్‌కార్డులు తేవాలని సిబ్బంది చెప్పారు. చేతికే డబ్బులు అందిస్తారని ఆశగా ఎదురుచూశారు. అయితే బ్యాంక్ ఖాతాతో డబ్బులు జమ చేస్తామని చెప్పడంతో నిరాశతో వెనుతిరిగారు. వలంటీర్లు ప్రతి నెలా మా ఇంటికి వచ్చి మాకు పెన్షన్ ఇచ్చేవారని, ఎన్నికల కోడ్ వలన ఇబ్బంది పడుతున్నామని పెన్షన్‌దారులు వాపోతున్నారు. బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేశామని సచివాలయ సిబ్బంది చెబుతున్నారని, ఎండలకు బ్యాంక్‌కు వెళ్లి ఎప్పుడు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పార్లపల్లిరామిరెడ్డి, రాచాయపేట, గోపవరం

గోపవరం : వీల్‌చైర్‌కే పరిమితమైన పార్లపల్లి రామిరెడ్డి అనే దివ్యాంగుడు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నాడు. పెన్షన్‌ల పంపిణీలో వలంటరీ వ్యవస్థను పక్కకుపెట్టడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. అయితే ఈ నెల 1వ తేదీ నుంచి బ్యాంకు అకౌంట్ ద్వారా పెన్షన్ అందజేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో సకాలంలో సొమ్ము అందక అవస్థలు పడుతున్నారు. వలంటీర్లు ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వాపోతున్నాడు.

రేపటి నుంచి ఉచిత యోగ శిక్షణ

వైవీయూ: కడప నగరంలోని రాజీవ్‌పార్కులో ఈనెల 3 నుంచి ఉచిత యోగ శిక్షణ ఇవ్వనున్నట్లు కడప నగరపాలక సంస్థ హార్టికల్చర్ ఏడీ అనిల్‌కుమార్ తెలిపారు. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు యోగ శిక్షకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9440925865 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని కడప ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్ క్రీడాంశాలకు సంబంధించిన వేసవి శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి యదుభూషణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శి డా. వి. బ్రహ్మయ్య ప్రారంభించారు.

కలసపాడు ఒడిలో అభివృద్ధి సవ్వడి

నిలువెల్లా శిథిల గాయాలతో కరువు దరువేస్తున్న పల్లెలకు ఓ భరోసా దొరికింది. సరైన సౌకర్యాలు లేక అభివృద్ధి మాటే లేక మూగబోయిన పట్టణాల్లో అభివృద్ధి వెల్లివిరిసింది. పల్లెలకు, పట్టణాలకు దశాబ్దాలుగా పట్టిన గ్రహణం వీడింది. పల్లె ముంగిట ఆర్బీకే ఆవిష్కృతమైంది. రైతు కంట కన్నీరు ఆగింది. పట్టణ శిగలో అభివృద్ధి కిరీటమై విరిసింది. భావితరాలు బంగారు భవితే లక్ష్యంగా విద్యాలయాలు కొత్తగా రూపుదిద్దుకున్నాయి. అభివృద్ధి పనుల కోసం వందల కోట్లు వచ్చి చేరాయి. ప్రతి ఇంట ప్రతిచోట సంక్షేమం విరబూసింది. అభివృద్ధి పరుగులు తీసింది. విద్య, వైద్యానికి, సాగు, తాగునీటికి మహర్దశ పట్టింది.



లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

- రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకు రూ.250 కోట్లు
- లిఫ్ట్ ఇరిగేషన్‌తో చెరువులకు జలకళ
- సర్కార్ బడులకు మహర్దశ

కలసపాడు: బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలంలో సంక్షేమం వెల్లివిరిసింది. అభివృద్ధి పరుగులు తీసింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. సంక్షేమం ఊసే లేకుండా పోయింది. ఈ ఐదేళ్లలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు నిండగా అభివృద్ధి పండుగగా సాగింది. ఈ ఐదేళ్లలో మండలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది.

ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులకు నీరు

మండలంలోని తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా దూలంవారిపల్లె వద్ద రూ.16.54 కోట్లతో లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా దూలంవారిపల్లె చెరువు, మేలకుంట, తడుకుచెరువు, రెడ్డిపల్లె చెరువులకు సాగునీరు అందించడం జరుగుతుంది. ప్రత్యక్షంగా మూడు చెరువులకు, పరోక్షలకు నాలుగు చెరువులకు సాగునీరు అందుతుంది. దీంతో సాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడం విశేషం.

నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తీసిపోకుండా మౌలిక వసతులను కల్పించింది. మండలంలో నాడు–నేడు కింద మొదటి విడత కింద 13 పాఠశాలలు, రెండవ విడత కింద 8 పాఠశాలలు మంజూరయ్యాయి. రూ.30 కోట్లతో పాఠశాల నూతన భవనాలు, తరగతి గదులు ఆధునీకరించి అభివృద్ధి చేశారు.

ఆర్బీకేల ద్వారా రైతులకు లబ్ధి

రైతులకు అన్నివిధాలా అందుబాటులో ఉండే విధంగా ప్రతి సచివాలయానికి అనుసంధానంగా రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఇందు కోసం ఒక ఆర్బీకే నిర్మాణానికి రూ.20 లక్షలు చొప్పున ఖర్చు చేశారు. గత ప్రభుత్వ పాలనలో విత్తనాలు, ఎరువులు కావాలంటే వ్యవసాయ కార్యాలయం వద్ద క్యూలో నిలబడి ఎన్నో అవస్థలు పడేవారు.

చెంతనే వైద్యసేవలు

ప్రజలకు నాణ్యతతో కూడిన మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారు. రూ.1.50 కోట్లు ఖర్చు చేసి నూతన భవనాలను నిర్మించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా రూ.30 లక్షలతో ఆధునీకరించారు.



మహానందిపల్లె సచివాలయం

మరెన్నో అభివృద్ధి పనులు

కలసపాడు మండలంలోని బ్రాహ్మణపల్లె, సిద్దమూర్తిపల్లె, మహానందిపల్లె, బలిజపల్లె గ్రామాల్లో జేజేఎం నిధులతో కోటి రూపాయలు వెచ్చించి నాలుగు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. రూ.16.54 కోట్లతో లిఫ్ట్‌ఇరిగేషన్ పనులు చేపట్టారు. 11 గ్రామ పంచాయతీల్లో రూ.2.20 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. బ్రాహ్మణపల్లె వద్ద రూ.2 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మించారు. ఎగువతంబళ్లపల్లె నుంచి రామాపురం మీదుగా సుగాలితాండ వరకు రూ.6.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు. కర్నంవారిపల్లె నుంచి రెడ్డికొట్టాల వరకు రూ.5 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు. రూ.23 లక్షలతో సహకార బ్యాంకు నూతన భవనం నిర్మించారు. అలాగే కలసపాడులో రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులు, రూ.50 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించారు.



చెన్నుపల్లె రైతుభరోసా కేంద్రం



సహకార పరపతి సంఘం భవనం



తెల్లపాడు విలేజ్ హెల్త్ క్లినిక్



బ్రాహ్మణపల్లె వద్ద రూ.2 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్



సుందరంగా గ్రామీణ రోడ్డు



కలసపాడు ప్రాథమిక పాఠశాల

ప్రజలకు చేసిన మేలు చూసి ఓటేయండి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ఖాజీపేట: ధాంఖాన్‌పల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట: కులం, మతం చూడకుండా అర్హతే ప్రమాణికంగా అందరికి సంక్షేమ ఫలాలు అందాయని, తాము చేసిన మేలు చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఖాజీపేట మండలం పత్తూరు పంచాయితీ పరిదిలోని నాగపట్నం, పత్తూరు హరిజనవాడ, పత్తూరు, ధాంఖాన్‌పల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో గ్రామాల్లోనే ప్రజల సమస్యలు పరిష్కారం దొరుకుతోందని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు రైతుల గ్రామాల్లోనే తీసుకుంటున్నారని తెలిపారు. అందుకే ప్రజల సంతోషం కోసం పనిచేసిన సీఎం జగన్‌ను తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, ఎంపీటీసీ రాముడు, రామకృష్ణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, కేసీకెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

బ్రహ్మంగారిమఠం: సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా బుధవారం మండలంలోని దిరసవంచ పంచాయతీలోని కమ్మవారిపల్లె, రామచంద్రాపురం, దిరసవంచ, ఎస్సీకాలనీలలో ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జీ), జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలని కోరారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు బిజివేముల మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, చింతాకు సుబ్బారెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి. కేశవరెడ్డి, మాదాల సుబ్బయ్య, అమరేశ్వర, మాదాల బ్రదర్స్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

దువ్వూరు : సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బయనపల్లె, నారాయణపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని, విద్య, వైద్య రంగాలతోపాటు మహిళలు, రైతుల సంక్షేమానికి జగనన్న విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, నారాయణపల్లె, బయనపల్లె సర్పంచ్‌లు నరసింహారెడ్డి, గుర్రాల రవణమ్మ, స్థానిక నేతలు శ్రీనివాసయాదవ్, గోపాల్ యాదవ్, మద్దిలేటి రెడ్డి, గుర్రాల రామమునిరెడ్డి, చిన్న మునిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, సంగన హరినాథరెడ్డి, బొంతపల్లె సుబ్బారెడ్డి, కానాల చంద్రహాస్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు గుడిపాడులో ప్రచారం

దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి గురువారం సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

మైదుకూరు: ఫ్యాన్ గుర్తు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సోదరుడు మధుర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మైదుకూరు మున్సిపాలిటీలోని శెట్టివారిపల్లెలో బుధవారం ఆయన ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని మధుర్ రెడ్డి తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంను చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా, శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కె.రవిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, గోవిందు రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠం: కమ్మవారిపల్లెలో ఎన్నికల ప్రచారంలో శెట్టిపల్లె అశోక్‌రెడ్డి



దువ్వూరు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి



మైదుకూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మధుర్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కలసపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్యదర్శి పి.రమణారెడ్డి, ఎంఈఓలు ప్రేమ్‌సాగర్, మస్తాన్‌వలి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 562 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు టి.లక్ష్మీవైష్ణవి, ఎస్.సానియా, 561 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన ఎగువరామాపురం పాఠశాల విద్యార్థి ఎస్.మొబీనా, తృతీయ స్థానంలో అదే పాఠశాలకు చెందిన విద్యార్థి పి.భావనశ్రీ, కస్తూర్బాగాంధీ పాఠశాలకు చెందిన వి.లక్ష్మీలను బహుమతులతో అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు పి.జె.వి.కవిత, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు యు.సుబ్రమణ్యం, ఓ.చంద్రహాసరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్‌బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్, జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్టీయూ నాయకులు, ఎంఈఓలు, ఉపాధ్యాయులు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మైదుకూరు : మండలంలోని నంద్యాలంపేట పంచాయతీ మూడు మాండ్లు (జేఆర్ రవీంద్రనగర్)కు చెందిన 70 కుటుంబాల వారు బుధవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైదుకూరు వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, నేట్లపల్లె రామాంజనేయులు ఆధ్వర్యంలో మూడుమాండ్లు గ్రామానికి చెందిన కొరిగెం కుటుంబీకులు శ్రీరాములు, రఘురాం, రామకృష్ణ, శ్రీనివాసులు, శివ, నాగసుబ్బయ్య, సుబ్బరాయుడు, సుధాకర్, నారాయణ, రామచంద్ర, నాగరాజు, భాస్కర్, అంజి, కాలువపల్లె రామాంజన, శ్రీరాములు, తిరుపతి తదితర 70 కుటుంబాల వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నేట్లపల్లె శివరాం, ఎంఎస్ఆర్, వేణుగోపాల్‌రెడ్డి, రామశివారెడ్డి, సుబ్బిరెడ్డి, వెంకటయ్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన షేక్ మస్తాన్ (మటన్) బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో మస్తాన్‌కు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పార్టీ కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనిపెంట సర్పంచ్ గౌస్ లాజం, ఖాదర్, నాయబ్ రసూల్, సొద్దల సురేష్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించండి



అట్లూరు: కమలకూరులో ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ



కాశినాయన: ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న డీసీగోవిందరెడ్డి

అట్లూరు: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. మండల పరిధిలోని కమలకూరు, కమలకూరు బీసీ కాలనీలలో మంగళవారం మాజీ సర్పంచ్ వద్దమాను సుబ్రమణ్యశాస్త్రి, సర్పంచ్ చిట్టిబోయిన సుబ్బయ్య, సోదినపల్లి చెంచునాగిరెడ్డి, లంకారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, బుట్టి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, బీసీ సంఘం జిల్లా నాయకుడు బుర్రి రాజ, తిరుపాల్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, అంకిరెడ్డి, చిన్నమునిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

కాశినాయన: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గంగనపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక నాయకులు కుళాయిరెడ్డి, గంటారమణారెడ్డి, వెంకటరెడ్డి, బసిరెడ్డి రామిరెడ్డి, జయకృష్ణారెడ్డి, సిద్దారెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్, గంగయ్య, రామచంద్రారెడ్డి, పులిరమణారెడ్డి, పులివెంకటరెడ్డి, సర్పంచ్‌లు వెంకటరామిరెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

గోపవరం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి గెలిపించాలని నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఎస్.రామాపురం పంచాయతీ పరిధిలోని కొత్తరేకలకుంట, మీరబ్బులాయపల్లె, సిద్దార్థనగర్ గ్రామాల్లో ప్రచారం చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, కె.రమణారెడ్డి, పి.కొండారెడ్డి, హరికృష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, పోకలవెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



గోపవరం: ప్రచారం చేస్తున్న రమణారెడ్డి